TELTEL/2023/87917

# జనం వెలుగు

www.janamvelugu.com, janamvelugu2023@gmail.com

అనునిత్యం అక్షరసత్యం

విలేఖర్లు కావలెను

జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను

ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి

9603322119

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సంపుటి : 02 సంచిక : 323 గురువారం 13 - 02 - 2025 ఎడిటర్ : సీతార్ల సురేష్ పేజీలు : 8 వెల : 6 /-

# మాయమౌతున్న కెనాల్ భూములు

**అక్రమ కట్టడాలు-అధికారుల నిర్లక్ష్యంపై అసంతృప్తి**
**అధికారుల మౌనం-భూకబ్జాదారులకు ఊతం**
**-అక్రమార్కులపై చర్యలేప్పుడు**
**-గత పాలకుల హాయంలో భూ కబ్జాలు**



జనంవెలుగు, నందిపేట్:-

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ భూములు, చెరువులు, కెనాల్‌లు కబ్జా కాకుండా పరిరక్షించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. అయినప్పటికీ, కొందరు అధికారులు అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.**

నందిపేట్ మండలంలోని వన్నెల్ కె గ్రామంలో ప్రభుత్వ భూములు, నీటిమార్గాలు అక్రమ కట్టడాలకు గురవుతున్నాయి. గ్రామానికి చెందిన బండి రవీందర్ పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, D71/1 నిజాంసాగర్ కెనాల్ పై అక్రమ నిర్మాణాలు జరుపుకుంటున్నా సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని, అనేకసార్లు సంబంధిత అధికారులైన గ్రామ పంచాయతీ కార్యదర్శి, నిజాంసాగర్ నీటిపారుదల శాఖ ఏఈ నందిపేట, మండల తహసీల్దార్, డిఎల్పీఓ ఆర్మూర్, జిల్లా కలెక్టర్లకు ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడం కలవరపాటుకు గురిచేస్తోందని అన్నారు. అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని, ప్రభుత్వ భూములను కాపాడాలని సంబంధిత అధికారులను కోరినా చర్యలు తీసుకోకపోవడం వల్ల పరిస్థితి మరింత దిగజారిందని ఆందోళన వ్యక్తం చేశారు. గత పాలకుల హయాంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల నిజాంసాగర్ కెనాల్ భూములు ఆక్రమణకు గురయ్యాయని, గ్రామంలో మాజీ నాయకులు ప్రభుత్వ భూములను అక్రమంగా విక్రయిస్తూ, సంబంధిత అధికారుల మౌనానుభావాన్ని ఆసరాగా చేసుకుంటున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేసినా స్పందన రాకపోవడంతో ముఖ్యమంత్రి ఫిర్యాదు వెనకాడబోనని ఆయన హెచ్చరించారు.

## తక్షణమే స్పందించాలని డిమాండ్

ప్రభుత్వ భూములు, నీటి వనరులు పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గ్రామస్థులు గుర్తు చేస్తున్నారు. నందిపేట్ మండలంలోని ఈ అక్రమ వ్యవహారంపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించి, అక్రమ కట్టడాలను తొలగించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఉచిత పథకాల ప్రకటన విధానాన్ని ఆక్షేపించిన సుప్రీం కోర్టు

**జనం వెలుగు, న్యూఢిల్లీ ఫిబ్రవరి 12:-** ఎన్నికల ముందు ఉచిత పథకాల ప్రకటన విధానాన్ని సుప్రీం కోర్టు బుధవారం ఆక్షేపించింది. ఉచిత రేషన్, నగదు అందుతున్నందున పని చేయడానికి జనం సుముఖంగా లేరని కోర్టు వ్యాఖ్యానించింది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు గూడు కల్పన హక్కు సంబంధిత పిటిషన్‌పై విచారణ సందర్భంలో సుప్రీం కోర్టు న్యాయమూర్తులు బిఆర్ గవాయ్, అగస్టీన్ జార్జి మసీహ్‌తో కూడిన ధర్మాసనం ఆ వ్యాఖ్యలు చేసింది. 'దురదృష్టవశాత్తు ఆ ఉచితాల కారణంగా జనం పని చేయడానికి సుముఖత చూపడం లేదు. వారు ఉచిత రేషన్లు



పొందుతున్నారు. వారు ఏ పనీ చేయకుండానే నగదు అందుకుంటున్నారు' అని జస్టిస్ గవాయ్ అభిప్రాయం వెలిబుచ్చారు.'వారి పట్ల మీ ఆందోళనను మేము గుర్తిస్తున్నాం. అయితే, వారిని సమాజంలో ప్రధాన స్రవంతిలో భాగం చేసి, దేశ అభివృద్ధికి పాటుపడేందుకు వారిని అనుమతించడం మెరుగు అవుతుంది కదా' అని బెంచ్ పేర్కొన్నది. పేదరిక నిర్మూలన పథకం ఖరారు ప్రక్రియలో కేంద్రం ఉన్నదని, అది పట్టణ ప్రాంత నిరాశ్రయులకు గూడు కల్పించడంతో సహా వివిధ సమస్యలను పరిష్కరించగలదని అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి బెంచ్‌తో చెప్పారు. పట్టణ పేదరిక నిర్మూలన పథకం ఎప్పటి నుంచి వర్తిస్తుందో కేంద్రం నుంచి ధ్రువీకరణ పొందవలసిందని అటార్నీ జనరల్‌ను బెంచ్ కోరింది. సర్వోన్నత న్యాయస్థానం ఆరు వారాల తరువాత ఈ విషయం విచారిస్తామని ప్రకటించింది.

# ఏప్రిల్‌లో తెలంగాణ సీఎస్ శాంతికుమారి రిటైర్మెంట్

**జనం వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 12:-** అతిపెద్ద పోస్ట్‌లో ఉన్న లేడీ ఆఫీసర్ తీరుతో అధికారులంతా విసిగిపోయారట. తమను పట్టించుకోకపోవడంతో ఇన్నాళ్లూ ఆవేదన పడ్డారట. సమస్యలపై స్పందించకపోయినా సర్దుకుపోయారట. ఉన్నతాధికారులు రిక్వెస్ట్ చేస్తే కూడా ఆ అధికారి అపాయింట్‌మెంట్ ఇవ్వలేదట. ఇవన్నీ మనసులో పెట్టుకుని బాధ పడుతున్న అధికారులంతా..ఇప్పుడు ఒక్కసారిగా రిలాక్స్ అవుతున్నారట. కారణం త్వరలోనే ఆ పెద్ద ఆఫీసర్ రిటైర్ కాబోతున్నారట. ఇంతకీ ఎవరా ఆఫీసర్ అంటే సీఎస్ శాంతికుమారి అంటున్నారు.తెలంగాణ మొట్టమొదటి మహిళా సీఎస్‌గా 2023 జనవరిలో పదవీ బాధ్యతలు చేపట్టారు శాంతికుమారి. పాలనాపరంగా బయట పెద్దగా వివాదాలు, విమర్శలు లేకపోయినా..సహచర అధికారుల్లో మాత్రం శాంతికుమారి తీరుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. సీఎం తర్వాత ప్రభుత్వ పెద్దగా, మిగతా %ఞూూ%ల నుంచి మొదలు ప్రభుత్వంలో పనిచేస్తున్న అధికారులందరికీ బాస్ స్థానంలో ఉన్న శాంతికుమారి అందుకు తగ్గట్టుగా వ్యవహరించడం లేదని చాలాకాలంగా విమర్శలు ఉన్నాయి. వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఐఏఎస్ అధికారులు, జిల్లా కలెక్టర్లను సీఎస్ శాంతికుమారి ఏ మాత్రం పట్టించుకునేవారు కాదని టాక్సెక్రటేరియట్‌లో వివిధ శాఖలకు అధిపతులుగా పనిచేస్తున్న సీనియర్ ఐఏఎస్ అధికారులతోనూ సీఎస్ శాంతికుమారి సఖ్యతగా ఉండేవారు కాదని తెలుస్తోంది. ఆయా శాఖలకు సంబంధించిన అంశాలపై చర్చించేందుకు కూడా సమయం ఇచ్చేవారు కాదని అధికారులు వాపోతున్నారట.కలెక్టర్లు తమ జిల్లాలకు సంబంధించిన అంశాలపై అపాయింట్‌మెంట్ అడిగినా శాంతి కుమారి స్పందించేవారు కాదని అంటున్నారు. ఇక ఐఏఎస్ అధికారులందరికి పెద్దగా ఉన్న శాంతికుమారి వారి సమస్యలు, ఇబ్బందులను ఏ మాత్రం పట్టించుకునేవారు కాదని, దీంతో అధికారులంతా అమె తీరుపై విసిగిపోయారన్న చర్చ జరుగుతోంది.ఇక అధికారులతోనే కాదు మంత్రులతోనూ సీఎం శాంతికుమారి ఇలానే వ్యవహరించేవారన్న టాక్ వినిపిస్తోంది. సీఎం రేవంత్ రెడ్డిని మినహా మంత్రులను కూడా పెద్దగా పట్టించుకోరట. మంత్రులు, ఐఏఎస్ అధికారుల పరిస్థితే ఇలా ఉంటే సామాన్యుల గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. వివిధ సమస్యలపై సెక్రటేరియట్‌కు వచ్చే విజిటర్స్‌ను సీఎస్ శాంతి కుమారి అస్సలు కలిసేవారు కాదట. గతేడాది నవంబర్‌లో సడెన్‌గా పది రోజుల పాటు అమెరికా పర్యటనకు వెళ్లారు శాంతి కుమారి.అయినా ఎవ్వరికి ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించలేదు. దీంతో



అప్పుడు ఆమె స్థాయిలో క్లియర్ చేయాల్సిన ఫైళ్లన్ని పెండింగ్‌లో పడిపోయి పాలనపై ప్రభావం పడిందట. ఇలా ప్రభుత్వ అధికారుల్లో ఆమె తీరుపై చాలా అసంతృప్తి వ్యక్తం అవుతుందట. కానీ కక్కలేక మింగలేక అన్నట్లు ఉన్నతాధికారి కాబట్టి లోలోన బాధపడుతూ వస్తున్నారట. అయితే త్వరలోనే ఆమె రిటైర్ కాబోతుండటంతో ఐఏఎస్ అధికారులంతా బిగ్ రిలీఫ్‌గా ఫీల్ అవుతున్నారట. కొత్తగా వచ్చే సీఎస్ అయినా తమకు తగిన ప్రాధాన్యత ఇచ్చి, సమస్యలను పట్టించుకోవాలని కోరుకుంటున్నారట సెక్రటేరియట్ ఉద్యోగులు.

## మార్చి 8 న, మహిళల కోసం సమర శంఖారావాన్ని పూరిస్తా



**జనం వెలుగు ఆర్మూర్:-** రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పడ్డ 35000 రూపాయల బాకీని ఈ నెలలోపు చెల్లించకపోతే రాష్ట్ర మహిళల కోసం మార్చి 8 న మహిళా దినోత్సవము న తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో సమర శంఖారావాన్ని పూరిస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి మహిళకు 2500 రుపా యలను ఇస్తానని, బీడి కార్మికులకు ఫించను 4000 రుపాయలకు పెంచుతానని,18 ఏళ్ళు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తానని చేసిన హామీలను సిఎం రేవంత్ విస్మరించాడని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయక పోతే గ్రామాలలో కాంగ్రెసు నాయకులను తిరగనీయ కుండా మహిళలచే సాగనంపిస్తానని ఆమె అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో వరంగల్ సభలో రాహుల్ గాంధీ డిక్లరేషన్ అమలు చేయలేదని, రైతులు తనను ఎక్కడ నిలదీస్తారోనని వరంగల్ కు రావాలంటే రాహుల్ జంకు తున్నాడని ఆమె అన్నారు. మహిళ లకు ఉచిత బస్సులకై బస్సులను తగ్గించి కిక్కిరిసిన జనాలతో ఉచిత ప్రయాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చి మహిళల పుస్తెలను సిఎం దొంగల పాలు చేస్తున్నాడని ఆమె ఆరోపించారు.

## ఈ నెల 17 న, యాదగిరి సంస్మరణ సభ



**జనం వెలుగు, ఆర్మూర్:-** నిజామాబాద్ లో ఈ నెల 17 న, రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించే సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకుడు కర్నాటి యాదగిరి సంస్మరణ సభను విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి బి దేవరాం కోరాడు. ప్రభుత్వ ఉద్యోగాన్ని తృణాప్రాయంగా త్యజించి సుమారు 50 సంవత్సరాలకు పైగా విప్లవోద్యమే జీవితంగా పని చేశాడని ఆయన తెలిపాడు. విద్యార్థులు, సానుభూతి పరులు, మేధావులు అందరు హాజరై ఈ సంతాప సభను విజయవంతం చేయాలని ఆయన కోరాడు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ కార్యదర్శి కిషన్, మచ్చర్ల రాజన్న, పద్మ, అనిల్ కుమార్, మమత, నిఖిల్, సిద్దార్థ, అరవింద్, బట్టు రవి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ చోరీ కేసులో నిందితుల అరెస్టు
## ఆర్మూర్ రూరల్ సిఐ శ్రీధర్ రెడ్డి



**జనం వెలుగు, బాల్కొండ:-** బాల్కొండ మండలంలోని నాగాపూర్ గ్రామంలో ఈ నెల 9 న ట్రాక్టర్ చోరీ కేసులో ముగ్గురు నిందితులతో పాటు ఒక కొనుగోలు దారుని పట్టు కుని అరెస్టు చేసినట్లు ఆర్మూర్ రూరల్ సిఐ శ్రీధర్ రెడ్డి తెలిపాడు. మండల కేంద్రమైన బాల్కొండ పట్టణంలోని పోలీసు స్టేషన్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలే ఖరుల సమావేశంలో ఆయన మాట్లాడాడు. మండలంలోని నాగాపూర్ గ్రామానికి చెందిన ఎంబరి మహేష్ కు చెందిన ట్రాక్టర్ ను, ట్రాలీని దొంగలు, దొంగిలించుకు పోయారని ఎంబరి మహేష్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నామోదు చేసుకుని దర్యాప్తు చేయడం జరిగిందని ఆయన తెలిపాడు. మందుల అరవింద్ అనే వ్యక్తి నాగాపూర్ గ్రామంలో పని చేశాడని, ట్రాక్టర్ పార్కింగ్ చేసి ఉండడం వలన, అరవింద్ పోయి రాజు, రవిలకు సమాచారం అందించి ఈ నెల 9 న ట్రాక్టర్ తో సహా ట్రాలీని అపహరించుకు పోయి మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లాలోని జిలాటి తాలూకాలోని విఠల్ కు లక్ష 20 వేయిల రుపాయలకు విక్రయిం చినట్లు నిందితులు ఒప్పుకున్నారని ఆయన తెలిపాడు. అలాగే మండలంలోని వివిధ గ్రామాలలో గల రైతులు తమ తమ ట్రాక్టర్లకు జిపిఎస్ ట్రాకర్ ఏర్పాటు చేసుకో వాలని దీని వలన వాహనం ఎక్కడున్నది, ఆ వాహనం ఎటు వైపు పోతున్నది తమ తమ ఫోనులలోనే చూసుకునే అవకాశం, సౌకర్యాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని ఆయన వివరించాడు. ఈ కార్యక్రమంలో ముప్కాల్ ఎస్ఐ రజనీకాంత్, కానిస్టేబుల్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశం



**జనం వెలుగు, భీంగల్:-** భీంగల్ పట్టణంలో బుధవారం రోజున బాల్కొండ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎల్జె గార్డెన్ నందు పట్టభద్రుల మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి, ఎమ్మెల్సీ ఎన్నికల బాల్కొండ ఇంచార్జ్ సామ రంగారెడ్డి ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఓటర్ పట్టభద్రులను ప్రతి ఒక్కరిని కలిసి ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన అంజిరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించే బాధ్యత బాల్కొండ నియోజకవర్గం నాయకులపై కార్యకర్తలపై ఉన్నదని బీజేవైఎం ఉమెన్స్ సెల్ కన్వీనర్ ఇందిరా ప్రియాంక, బీజేవైఎం ప్రో సెల్ కన్వీనర్ కోమలి నాయక్ ఈ సమావేశంలో అన్నారు. ఇట్టి కార్యక్రమంలో బాల్కొండ కన్వీనర్ మల్కన్న గారి మోహన్, జిల్లా కౌన్సిల్ మెంబర్ యోగేశ్వర్ నరసయ్య, పట్టణ అధ్యక్షుడు కనికరం మధు సీనియర్ నాయకులు ఆరే రవీందర్, సంధ్యా రాజ్, బండారి లక్ష్మణ్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.